జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం 12 జూన్ 2026 పేజీలు : 14



2 లో..

## పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం

## రాష్ట్ర ముఖ్యమంత్రి నల్గొండ జిల్లా

# పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**నల్గొండ జూన్ 11(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

సుమారు 14,500 కోట్ల రూపాయల వ్యయంతో రాష్ట్ర వ్యాప్తంగా నిర్మించనున్న హ్యాం రోడ్ల శంకుస్థాపన నిమిత్తం ఈ నెల 17 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లా, కనగల్ వస్తున్న దృష్ట్యా రాష్ట్ర ముఖ్యమంత్రి రాకకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం..మిగతా 2లో





## విద్యను వ్యాపారంగా కాదు... సామాజిక సేవగా భావించాలి....

**తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందించాలి**

**- ఎమ్మెల్యే బిఎల్ఆర్**

**మౌంట్ కార్మెల్ లిటిల్ కిడ్స్ పాఠశాల ప్రారంభం**

**మిర్యాలగూడ, జూన్ 11,( ప్రజాజ్యోతి ):**

విద్యారంగాన్ని వ్యాపార రంగంగా మార్చకుండా తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రైవేటు పాఠశాలలు పనిచేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తులలక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ) అన్నారు . గురువారం మిర్యాలగూడలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో నూతనంగా నిర్మితమైన మౌంట్ కార్మెల్ లిటిల్ కిడ్స్ పాఠశాలను ఆయన ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. సామాజిక సేవా దృక్పథముతో విద్యారంగ అభివృద్ధికి ప్రైవేట్ పాఠశాల లయజమాన్యాలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అడ్డగోలుగా ...మిగతా 2లో

## నగరాభివృద్ధి ప్రజా సేవలను మరింత మెరుగుపరచాలి..

**పారిశుధ్యం, త్రాగునీరు, పన్ను వసూళ్లు, వర్షాకాల సన్నద్ధతపై కమిషనర్ సమీక్ష.**

2




## ఏఎమ్ఆర్పి హై లెవెల్ కెనాల్ లైనింగ్ పనుల పట్ల హర్షం

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

7



# పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం

## తెలంగాణ రక్షణ సేన ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి మణిపాల్ రెడ్డి

ఆలేరు జూన్ 11 ప్రజా జ్యోతి

పార్టీ సిద్ధాంతాలు లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి సంస్థలు బలోపితం చేయడానికి కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని టిఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి కందడి మణిపాల్ రెడ్డి అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో టిఆర్ఎస్ జండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు తమ్మడి పద్మారావు జెండాన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మహిపాల్ రెడ్డి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన పార్టీని గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు మరింత బలోపితం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే కమిషన్ల పార్టీ అన్నారు. యువతకు ఉపాధి కల్పించాలంటే టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు అందుకు కాంగ్రెస్ పార్టీని గద్దెకించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంపల విజయ్ కుమార్, భీమ గాని వెంకటేష్, పర్రె ప్రభా కర్, మహిళలు టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నగరాభివృద్ధి ప్రజా సేవలను మరింత మెరుగుపరచాలి..

## పారిశుధ్యం, త్రాగునీరు, పన్ను వసూళ్లు, వర్షాకాల సన్నద్ధతపై కమిషనర్ సమీక్ష..

నల్లగొండ టౌన్ జూన్ 11, (ప్రజా జ్యోతి ): నగరాన్ని పరిశుభ్రమైన, అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దడంతో పాటు ప్రజలకు నాణ్యమైన పౌర సేవలు అందించాలని నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని మేయర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో నిర్వహించిన శాఖల వారీ సమీక్ష సమావేశంలో కమిషనర్ వివిధ అంశాలపై అధికారులతో సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బి. శరత్ చంద్ర మాట్లాడుతూ.. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి నగర ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సంకల్పంతో పనిచేస్తున్నారని ఆ లక్ష్యసాధనకు అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు.నగర పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా, అభివృద్ధి పనులు, ఆస్తి పన్ను వసూళ్లు, ట్రేడ్ లైసెన్సులు, టౌన్ ప్లానింగ్, ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం, వర్షాకాల సన్నద్ధత తదితర అంశాలపై, అలాగే ప్రజారోగ్యం పారిశుద్ధ్యం ప్రజల సమస్యలు వెంటనే గుర్తించి పరిష్కరించే దిశగా పనిచేయాలని




అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ పి. వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,పి. అశోక్ కుమార్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లు,వి. దిలీప్, టి. ప్రవీణ్, టౌన్ ప్లానింగ్ అధికారి జె. సుకన్య, శానిటరీ సూపర్వైజర్ జి. శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, వార్డ్ అధికారులు, శానిటేషన్ జవాన్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# విద్య ను వ్యాపారంగా కాదు... సామాజిక సేవగా భావించాలి....

## తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందించాలి

## - ఎమ్మెల్యే బిఎల్ఆర్

## మౌంట్ కార్మెల్ లిటిల్ కిడ్స్ పాఠశాల ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

ఫీజులు వసూలు చేయకుండా సామాన్యులను దృష్టిలో పెట్టుకొని ఫీజులను నిర్ణయించి నిరుపేద విద్యార్థులకు మంచి విద్య అందించేలా పలువురికిఆదర్శప్రాయంగా లిటిల్ కిడ్స్ పాఠశాల నిలబడాలని పాఠశాల యాజమాన్యానికి సూచించారు.నూతనంగా పాఠశాలలో అడ్మిషన్ తీసుకునే ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటాలని దాని సంరక్షణబాధ్యతను సైతం ఇవ్వాలని అన్ని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలకు సూచన చేశారు. ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ విశాలమైన స్థలములో ట్రాఫిక్ కు ఎలాంటి ఇబ్బంది లేకుండా చక్కటి వాతావరణంలో లిటిల్ కిడ్స్ పాఠశాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. డిసిసి సెక్రెటరీ చిలుకూరి బాలు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలు పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ ను నిషేధించే విధంగా సహకరించాలని అదేవిధంగా ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని కోరారు. అనంతరం పాఠశాల చిన్నారులతోనిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుడిపాటి నవీన్, 16వ,వార్డ్ కౌన్సిలర్ జన్నపాల సునీత కిరణ్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, మహేందర్ రెడ్డి అడ్వకేట్ గూడూరు శ్రీనివాసరావు, మౌంట్ కార్మెల్ వ్యవస్థాపక కరెస్పాండెంట్ పీవీకే రామన్, లోటస్





స్కూల్ కరస్పాండెంట్ వరప్రసాద్, సాయి టెక్నో స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసచార్యులు, దాహిల్ కరస్పాండెంట్ సాయి శ్రీనివాస్, నవ జ్యోతి స్కూల్ ప్రిన్సిపాల్ చార్లెస్, సురేందర్ రెడ్డి, కాకతీయ వెంకట్, కలీం, ట్రాస్మా జిల్లా నాయకులు శ్యామ్ సుందర్ రెడ్డి, జాన్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, సోమయ్య, రాజు, లిటిల్ కిడ్స్ డైరెక్టర్స్ జయరాజన్, రవీందర్ రెడ్డి, రవికుమార్, ప్రసాద్ తోపాటు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి నల్గొండ జిల్లా పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవర్, ఆర్ అండ్ బి అధికారులు, సంబంధిత జిల్లా అధికారులతో ముఖ్యమంత్రి రాక ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్న హ్యాం రోడ్ల పైలాన్, బహిరంగ సభ నిర్వహించే ప్రదేశం, బహిరంగ సభకు ఏర్పాట్లు, ఇతర ఏర్పాట్లపై సమావేశంలో చర్చించారు. హ్యాం రోడ్లతోపాటు, మరి కొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి చే ఇక్కడ నుండే శంకుస్థాపనలు నిర్వహించే విషయమై సమావేశంలో మంత్రి అధికారులతో చర్చించారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి తో ధర్వేశిపురం రేణుక ఎల్లమ్మ తల్లి దర్శనం చేయించి ధర్వేశిపురం రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయాన్ని ఆధునికరించేందుకు చర్యలు తీసుకుంటున్నందున అవకాశం ఉంటే దేవాలయ ఆధునికరణ పనులకు కూడా ఎల్లమ్మ తల్లి దేవాలయం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రితో శంకుస్థాపన చేయించేందుకు ప్రయత్నిస్తామని మంత్రి తెలిపారు. శిలాఫలకం, ఇతర ఏర్పాట్లపై సంబంధిత శాఖ అధికారులు దృష్టి కేంద్రీకరించాలని కొరారు. అనంతరం హ్యాం రోడ్ల శంకుస్థాపన, బహిరంగ సభకు హాజరయ్యే విధంగా ప్రాథమికంగా ఏర్పాట్లు చేసేలా మంత్రి అధికారులకు సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సభను విజయవంతం చేసేందుకు అధికారులు అందరూ సమిష్టిగా కృషి చేయాలని చెప్పారు. అంతేకాక సభకు హాజరయ్యే ప్రజల కోసం టెంట్లు, కుర్చీలు, తాగునీరు, ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయాలని, ఏర్పాట్లలో ఎక్కడ లోపం లేకుండా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, జిల్లా అధికారులతో కలిసి గురువారమే కనగల్ వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగ సభకు, హ్యాం రోడ్ల శంకుస్థాపనకు స్థలాన్ని పరిశీలించడం జరిగిందని, అలాగే పైలాన్ ఏర్పాటు చేసే స్థలం, బందోబస్తుతో సహా పరిశీలించి నట్లు వెల్లడించారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, ఆర్ అండ్ బి సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి,డి ఈ గణేష్, జెడ్పిసిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఈ సమావేశంలో ఉన్నారు.



# ఎరువుల దుకాణాలలో జిల్లా అంతర్గత విత్తన తనిఖీ బృందం తనిఖీలు







**ఆలేరు జూన్ 11 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని అన్ని విత్తనాల మరియు ఎరువుల దుకాణాలలో జిల్లా అంతర్గత విత్తన తనిఖీ బృందం తనిఖీలు జరిపింది. ఆలేరు ఏఓ శ్రీనివాస్ తో కలిసి విత్తన తనిఖీ బృందం సభ్యులు మోత్కూరు ఏఓ కీర్తి , పోలీస్ కానిస్టేబుల్ సతీష్ కలిసి తనిఖీలు నిర్వహించి, విత్తనాల స్టాక్ రిజిష్టర్లును మరియు విత్తన ప్యాకెట్ల పై గల వివరాలను పరిశీలించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. విత్తనాలను తప్పకుండా వీఞా ధర మేరకు మాత్రమే అమ్మాలని అంతకు ఎక్కువగా అమ్మితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతీ రోజూ తప్పకుండా స్టాక్ బోర్డు రాయాలని ఆదేశించారు.విత్తనాల డీలర్లు రైతులు అడిగిన కంపెనీల విత్తనాలను మాత్రమే ఇవ్వాలని, అలా కాకుండా డీలర్లు వారికి నచ్చిన విత్తనాలను రైతులకు ఇవ్వకూడదని సూచించారు. పత్తి విత్తనాల విషయంలో ప్రస్తుతం మార్కెట్లో అందుబాటులో ఉన్న పత్తి విత్తనాలు అన్ని కూడా బీటీ2 హైబ్రిడ్ విత్తనాలే, అన్ని రకాల విత్తనాలు ఒకే విధమైన దిగుబడిని ఇస్తాయి. రైతులు కొన్నిచోట్ల ఒకటి, రెండు కంపెనీల విత్తనాల కోసం డిమాండ్ చేయడం, ఆ కంపెనీల విత్తనం మాత్రమే కావాలని అడుగుతున్నారు. కానీ యాజమాన్య పద్ధతులే దిగుబడికి కారణం అవుతాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. గతంలో కూడా రైతులు ఇలాగే ఒకే రకమైన విత్తనాలు కావాలని కోరితే, మార్కెట్లో అందుబాటులో ఉన్న హైబ్రిడ్లపై విశ్వవిద్యాలయం అధ్యయనం చేసి దిగుబడులపై అంచనా వేసింది. ఆ హైబ్రిడ్ల దిగుబడుల్లో పెద్దగా తేడా లేదని పరిశోధనలో తేలింది. రైతులు విత్తనాలను వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధీకృత డీలర్ల దగ్గర నుండి మాత్రమే కొనుగోలు చేయాలనీ కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా విత్తనాల ప్యాకెట్ పై వివరాలను సరిచూసుకోవాలన్నారు. విత్తనాలు కొనుగోలు చేశాక బిల్లు రశీదు తప్పకుండా తీసుకోవాలన్నారు.విత్తనాల ప్యాకెట్లను మరియు బిల్లు రశీదులను పంటకాలం పూర్తయ్యేవరకూ జాగ్రత్తగా భద్రపరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విత్తనాల మరియు ఎరువుల దుకాణాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

### -ఎంఈఓ కి వినతిపత్రం అందజేసిన డివైఎఫ్ఐ నాయకులు




**హుజూర్ నగర్ జూన్ 11 (ప్రజా జ్యోతి)**

మండల పరిధిలోని అన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలను విద్యాశాఖ అధికారులు సందర్శించి ప్రభుత్వ నిబంధనల అమలును పరిశీలించాలని డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మండల విద్యాశాఖ అధికారి సైదా నాయక్ ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు ఇందిరాల నరేష్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల వసూళ్లను నియంత్రించాలని, పాఠ్యపుస్తకాల విక్రయాలను నిలిపివేయాలని కోరారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. యూనిఫాం, షూస్, టై, ఐడీ కార్డు, అడ్మిషన్ ఫీజుల పేరుతో అధిక మొత్తాలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, లేకపోతే డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి లోహిత్, డీవైఎఫ్ఐ నాయకులు గోబ్బి అబ్రహం, రామాల అనిల్, నకినబోయిన శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ అడ్మిషన్ల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 11(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట జిల్లా కేంద్రం సమీపంలోని బాలెంలలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్స్ కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.నీల గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.తమ కళాశాలలో బీఏ(హిస్టరీ,ఎకనామిక్స్,పొలిటికల్ సైన్స్),బీకాం (కంప్యూటర్ అప్లికేషన్స్),బీకాం(జనరల్),బీఎస్సీ( మ్యాథ్స్,ఫిజిక్స్,కెమిస్ట్రీ),బీఎస్సీ (మ్యాథ్స్,స్టాటిస్టిక్స్,డాటా సైన్స్),బీఎస్సీ(బోటనీ,జువాలజీ,కెమిస్ట్రీ), బీఎస్సీ(మైక్రో బయాలజీ,జువాలజీ,కెమిస్ట్రీ) గ్రూపులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థినిలు సంబంధిత సర్టిఫికెట్స్ తో కళాశాలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అడ్మిషన్స్ కొరకు సంప్రదించవచ్చని తెలిపారు.టీసీ, ఎస్ఎస్సీ మెమో, ఇంటర్మీడియట్ షార్ట్ మెమో, బోనఫైడ్ సర్టిఫికెట్స్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డ్, ఐదు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు,దోస్త్ ఐడితో ఆసక్తిగల విద్యార్థినిలు కళాశాలలో హాజరు కావాలని కోరారు.మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 7995010681లో సంప్రదించవచ్చని తెలిపారు.

## 6 గ్యారంటీలో ప్రభుత్వం విఫలం

**ఆలేరు జూన్ 11 ప్రజా జ్యోతి**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి 6 గ్యారంటీలు అమలు చేస్తామన్న మాట నీటి మూటలాగా మారిందని టిఆర్ఎస్ మాజీ మండల్ సెక్రెటరీ జనరల్ చిరబోయిన నర్సింగ్ యాదవ్ అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. లారీలు సక్రమంగా రాకపోవడంతో రైతులు నానా ఇబ్బందులు పడ్డారన్నారు. రైతుబంధు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందన్నారు. గతంలో 24 గంటలు కరెంటు ఇచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కేవలం 12 గంటలు మాత్రమే ఇస్తుందన్నారు. అది కూడా సక్రమంగా ఇవ్వడం లేదని ఆరోపణ చేశారు. రైతులకు బోనస్ ఇస్తానన్న మాట నెరవేర్చలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని కోరారు. ఇచ్చిన మాట నెరవేర్చకుంటే తొందర్లోనే రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్తారన్నారు



## ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ జిల్లా నాయకులు నక్కల మాధవరెడ్డి

**వలిగొండ జూన్11(ప్రజాజ్యోతి న్యూస్)**

వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామానికి చెందిన వేముల ఎల్లమ్మ గత కొద్ది రోజుల క్రిందట అనారోగ్య కారణాలతో మరణించడం జరిగింది. నిరుపేద కుటుంబం కావడంతో వారి కుటుంబ పరిస్థితిని చూసి చలించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నక్కల మాధవరెడ్డి దయార్థ హృదయంతో మృతురాల కుటుంబ సభ్యులకు పదివేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వడ్డేమాన్ దేవేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జక్క దామోదర్ రెడ్డి, సిలువేరు మహేష్,మండల నాయకులు బుగ్గ మనోజ్ కుమార్, పల్లెర్ల మల్లేష్, పర్వతం రాజు, బుగ్గ మల్లయ్య, పల్లెర్ల బిక్షపతి,వేముల అశోక్, పల్లెర్ల కిషన్, మంద రాజు తదితరులు పాల్గొన్నారు



# దళిత క్రైస్తవుల అవగాహన సదస్సును విజయవంతం చేయండి... పి. డేవిడ్ రాజ్

**నల్గొండ జూన్ 11,(ప్రజా జ్యోతి ):**

ఈనెల 13న నల్లగొండలో నిర్వహించే దళిత క్రైస్తవుల అవగాహన సదస్సును విజయవంతం చేయాలని ఏఐసిఎఫ్ ఉమ్మడి నల్లగొండ కోఆర్డినేటర్ పి. డేవిడ్ రాజ్ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని గడియారం సెంటర్ సమీపంలో గల సెల్ఫ్ బాప్టిస్ట్ చర్చ్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని 1950 ప్రె సిడెన్షియల్ ఆర్డర్ ను తొలగించాలని డిమాండ్ చేస్తూ నల్లగొండలోని లక్ష్మీ గార్డెన్లో నిర్వహించే అవగాహన సదస్సుకు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, అదేవిధంగా ఏఐసిఎఫ్ జాతీయ అధ్యక్షుడు గద్దపాటి విజయరాజు తో పాటు క్రైస్తవ నాయకులు, పలువురు వక్తలు హాజరవుతున్నారని తెలిపారు. దళిత క్రిస్టియన్లకు ఎస్సీ హోదా కల్పించి వారిపై చూపిస్తున్న వివక్షను వెంటనే తొలగించాలని అందరితోపాటు వారిని కూడా సమానంగా చూడాలని కోరారు. దళిత క్రిస్టియన్లకు ఎస్సీ హోదా కల్పించకపోతే దళిత సంఘాల నాయకులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈనెల 13న జరిగే క్రైస్తవ



సదస్సుకు జిల్లావ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు అధిక సంఖ్యలో తరలివచ్చి సదస్సును విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సెల్ఫ్ బాప్టిస్ట్ చర్చి ప్రెసిడెంట్ క్రిస్టఫర్, ఆర్సీఎం చర్చి ఫాదర్ జీవన్, బిషప్ సమర్పన్ కుమార్, హెబ్రోన్ సేవకులు జాకోబు రిటైర్డ్ సూపర్డెంట్ ఇంజనీర్ చిట్యాల పాల్ రాజ్ , హెడ్ మాస్టర్ ప్రభు దాస్, డి. ప్రేమ్ కుమార్, మేడి లక్ష్మయ్య, శౌరయ్య, యాచారం యాకోబ్, చింత సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# భీమన్‌పల్లిలో ఆయిల్ పామ్ తొలి కోత ఉత్సవం

## రైతులకు శిక్షణ -- మరో 50 ఎకరాల్లో సాగుకు ఆసక్తి

## - ఆయిల్ ఫెడ్ జిల్లా మేనేజర్ ప్రవీణ్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, జూన్ 11 (ప్రజాజ్యోతి):**

మండలంలోని భీమన్‌పల్లి గ్రామంలో ఆయిల్ పామ్ ఎఫ్ఎఫ్బీ హార్వెస్టింగ్ ఉత్సవం, రైతుల శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆయిల్ పామ్ రైతు కొత్త పర్వత రెడ్డి తన 14 ఎకరాల తోటలో తొలి ఎఫ్ఎఫ్బీ కోతను ప్రారంభించి ఆనందం వ్యక్తం చేశారు. 2022 ఆగస్టులో ప్రారంభించిన ఆయిల్ పామ్ సాగు మూడు సంవత్సరాల తర్వాత తొలి దిగుబడిని ఇవ్వడంతో రైతులు



ఆయనను అభినందించారు.పోచంపల్లి మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు కార్యక్రమంలో పాల్గొని ఆయిల్ పామ్ సాగు పద్ధతులపై అవగాహన పొందారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫెడ్ జిల్లా మేనేజర్ ప్రవీణ్ రెడ్డి పంట ప్రాముఖ్యత, నీటి యాజమాన్యం, ఎరువుల వినియోగం, కోత విధానాలు, ఉత్తమ సాగు పద్ధతులపై రైతులకు సమగ్రంగా వివరించారు. కార్యక్రమం ద్వారా రైతుల్లో ఆసక్తి పెరిగి కొత్తగా సుమారు 50 ఎకరాల విస్తీర్ణాన్ని ఆయిల్ పామ్ సాగుకు గుర్తించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కర్నాటి వరలక్ష్మి, ఉపసర్పంచ్ గంగాదేవి గురవయ్య, కొత్త ముత్యం రెడ్డి, జగన్ రెడ్డి, యాట కైలాసం, వడ్డమోని వెంకటేష్, సిలువేరు నరసింహ, సింగం పెద్ద సాయిలు, గంగాదేవి రవి, చెక్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహం లభ్యం

## - ఆచూకీ తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వండి

## - నాగార్జునసాగర్ పట్టణ ఎస్ఐ సతీష్

**నాగార్జునసాగర్ జూన్ 11ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ విజయపురి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం ఒక గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహం లభ్యమైనట్లు పట్టణ సబ్ ఇన్‌స్పెక్టర్ సతీష్ తెలిపారు,ఈ సందర్భంగా ఆయన తెలిపిన వివరాల ప్రకారం,సాయంత్రం సమయంలో దయ్యాలగం డి సమీపంలోని నెల్లికల్ క్రాస్‌రోడ్ దాటిన తర్వాత,జాతీయ రహదారి పక్కన ఒక వ్యక్తి మృతదేహం పడి ఉండటాన్ని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకొని మృతదే హాన్ని పరిశీలించినట్లు తెలిపారు, మృతుడి వయస్సు సుమారు 55 సంవత్సరాలు ఉండవచ్చని ఎస్ఐ పేర్కొన్నారు.మృతుడు మురికి బట్టలతో ఉన్నాడని,తీవ్రమైన ఎండల (వడదెబ్బ) కారణంగా మరియు సరైనఆహారం లభించకపోవడం వల్లే అతడు మరణించి ఉండవచ్చని భావించారు,ప్రస్తుతం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హిల్ కాలనీలోని ప్రభుత్వ కమల నెహ్రూ ఆసుపత్రి మార్చురీకి తరలించినట్లు తెలిపారు,మృతుడికి సంబంధించిన ఎలాంటి గుర్తింపు కార్డులు లభించకపోవడంతో,అతని వివరాల కోసం విజయపురి టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నామన్నారు,మృతుడి గుర్తింపు తెలిసిన వారు వెంటనే స్థానిక నాగార్జునసాగర్ విజయపురి పట్టణ పోలీసులను సంప్రదించాలని కోరారు.



# తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొల్లు బాలకృష్ణ..



**నల్గొండ రూరల్ జూన్ 11,(ప్రజా జ్యోతి ):**



టీఎన్జీవోస్ యూనియన్ సెంట్రల్ అసోసియేషన్ భవనం నాంపల్లి లో జరిగిన తెలంగాణ రాష్ట్ర వసతి గృహ సంక్షేమ అధికారుల సర్వసభ్య సమావేశంలో ఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ వారి కార్యదర్శి ముజీబ్ సమక్షంలోనల్గొండ జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని పెద్దవూర గిరిజన ప్రభుత్వ సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్గా విధులు నిర్వర్తిస్తున్న కొల్లు బాలకృష్ణ ను తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సెంట్రల్ అసోసియేషన్, వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నుకోవడం జరిగింది.. ఈ సందర్భంగా వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్ , కోశాధికారి బి లక్ష్మణ్ ఎన్జీవో యూనియన్ నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగిళ్ళ మురళి, కార్యదర్శి జే. శేఖర్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు నల్గొండ జిల్లా వార్డెన్సుల సంఘం అధ్యక్షుడు భీమ గాని రణధీవే, సెక్రటరీ సత్యనారాయణ అభినందనలు తెలియజేశారు.

# వాహనాల వేలంపాట ఆదాయం రూ.106410

## -ఎక్సైజ్ జిల్లా అధికారి లక్ష్మా నాయక్

**హుజూర్ నగర్ జూన్ 11 (ప్రజా జ్యోతి)**



వేలంపాట ద్వారా రూ. 106410 ఆదాయం సమాకూరినట్లు ఎక్సైజ్ జిల్లా అధికారి లక్ష్మా నాయక్ తెలిపారు. అయన తెలిపిన వివరాలు హుజుర్నగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో సీజ్ చేయబడిన 11 వాహనాలకు గురువారం ఉదయం 11 గంటలకు హుజుర్ నగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్. లక్ష్మా నాయక్ ఆద్వర్యంలో వేలం నిర్వహించారు. వేలంలో 11 వాహనాలకు గాను 7 వాహనాలు మాత్రమే కొనుగోలు చేశారు. మిగిలిన 4 వాహనాలను కొనుగోలు చేసేందుకు ఎవరూ ముందుకు రాలేదు.7 వాహనాలకు ప్రభుత్వం నిర్ణయించిన మొత్తం 48000 కాగా జీఎస్టీ తో కలుపుకొని వేలం లో 106410 రూపాయలు ఆదాయం సమాకూరిందన్నారు. వేలంపాట వచ్చిన నగదు మొత్తాన్ని ప్రభుత్వ ఖాతాలో జమ చేసినట్లు జిల్లా అధికారి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ పోలీసులు, పలువురు వాహన కొనుగోలు దారులు పాల్గొన్నారు.

# సికిందర్‌నగర్‌లో టాస్క్‌ఫోర్స్ దాడులు

## 20 కిలోల నకిలీ విత్తనాల స్వాధీనం

## పోలీసులను తప్పించుకునేందుకు పురుగుల మందు తాగబోయిన నిందితుడు

## గాంధీ ఆస్పత్రికి తరలింపు

**ఆలేరు, జూన్ 11 (ప్రజా జ్యోతి):**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం సికిందర్‌నగర్ గ్రామంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిర్వహించిన దాడుల్లో నకిలీ విత్తనాల గుట్టు రట్టయింది. గ్రామానికి చెందిన చిన్నబత్తిని అమరేశ్ నివాసంలో సోదాలు నిర్వహించిన అధికారులు సుమారు 20 కిలోల నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు. విచారణ సందర్భంగా మరోచోట కూడా విత్తనాలు నిల్వ ఉంచినట్లు అమరేశ్ పోలీసులకు తెలిపాడు. దీంతో అతడిని వెంట తీసుకుని సంబంధిత ప్రాంతానికి వెళ్లిన అధికారులు, మరిన్ని ఆధారాలు సేకరించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పోలీసులను తప్పించుకునేందుకు అమరేశ్ పురుగుల మందు సేవించేందుకు యత్నించాడు. అప్రమత్తమైన పోలీసులు వెంటనే అడ్డుకుని అతడిని చికిత్స నిమిత్తం భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం సికింద్రాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి రిఫర్ చేశారు. ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ప్రాణాపాయం లేదని వైద్యులు వెల్లడించినట్లు సమాచారం. కాగా, అమరేశ్‌పై గతంలో కూడా నకిలీ విత్తనాల విక్రయాలకు సంబంధించి కేసు నమోదైందని పోలీసులు తెలిపారు. రైతులను మోసం చేసే నకిలీ విత్తనాల వ్యాపారంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్న



అధికారులు, ఈ వ్యవహారంలో మరిన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ఘటనతో సికిందర్‌నగర్ ప్రాంతంలో కలకలం రేగగా, నకిలీ విత్తనాల విక్రయాలపై వ్యవసాయ, పోలీసు శాఖలు మరింత నిఘా పెంచాలని రైతులు కోరుతున్నారు.

# అయ్యో అన్నదాత... ధాన్యం కొనేదెన్నడు? నీ కష్టం తీరేదెన్నడు?

## కొనుగోలు జాప్యంతో వర్షార్పణమవుతున్న అన్నదాత చెమట



**భూదాన్ పోచంపల్లి, జూన్ 11 (ప్రజాజ్యోతి):**

హమాలీలు, లారీల కొరతతో పాటు కొనుగోలు ప్రక్రియలో జాప్యం కారణంగా అనేక గ్రామాల్లో సుమారు 30 శాతం ధాన్యం ఇంకా కొనుగోలు కేంద్రాలు, మార్కెట్ యార్డుల్లోనే నిల్వ ఉంది. ఇదే సమయంలో కురుస్తున్న వర్షాలకు ధాన్యం తడిసి నాణ్యత కోల్పోతుండటంతో రైతుల కళ్లలో ఆందోళన స్పష్టంగా కనిపిస్తోంది.
ఇప్పటికే పెరిగిన సాగు ఖర్చులు, అప్పుల భారం, ప్రకృతి వైపరీత్యాలతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు ఈ వర్షాలు మరింత గుండెకోతగా మారాయి. కళ్లముందే ధాన్యం తడిసి నష్టపోతుండటంతో నెలల తరబడి చేసిన కష్టం వృథా అవుతోందని రైతులు వాపోతున్నారు.
"చెమట చుక్కలతో పండించిన పంటను అమ్ముకునేలోపే వర్షం ముంచెత్తింది. ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు చేసి మమ్మల్ని ఆదుకోవాలి" అని రైతులు వేడుకుంటున్నారు.
తక్షణమే అధికారులు స్పందించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు, వర్షాలకు తడిసిన ధాన్యాని కూడా బేషరతుగా కొనుగోలు చేయాలని అన్నదాతలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. రైతు చెమట ఫలితం వర్షార్పణం కాకుండా ప్రభుత్వం, అధికారులు అత్యవసర చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# దిశ కమిటీ సభ్యురాలుగా చల్లూరు సర్పంచ్

రాజపేట, జూన్ 11(ప్రజాజ్యోతి )రాజాపేట మండలం చల్లూరు గ్రామ సర్పంచ్ భీమగాని రూప బాలనర్సయ్య జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (ఐ×ూనాూ) సభ్యురాలిగా నియమితులయ్యారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి సిఫారసు, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రోత్సాహం, సహకారంతో, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఐఏఎస్ భీమగాని రూప బాలనర్సయ్యని కమిటీ సభ్యురాలిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గ్రామీణాభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాల అమలు, స్థానిక సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషిస్తున్న భీమగాని రూప బాలనర్సయ్య కి ఈ బాధ్యత దక్కడం చల్లూరు గ్రామానికి గర్వకారణంగా నిలిచిందని గ్రామస్తులు కొనియాడారు.
ఈ సందర్భంగా తనకు ఈ గౌరవప్రదమైన అవకాశం కల్పించిన నేతలకు, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా డిషా కమిటీ సభ్యురాలిగా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి జిల్లా, గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె తెలిపారు.



# రేణిగుంటలో బడిబాట కార్యక్రమం.

**,రాజపేట, జూన్ 11(ప్రజా జ్యోతి**

)మండలంలోని రేణిగుంట గ్రామం లో అమ్మ మాట అంగన్వాడి బాట, బడిబాట కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ కర్రే వెంకటేష్ ఉపసర్పంచ్ బోళ్ల హర్షవర్ధన్ రెడ్డి వార్డు సభ్యులు కళ్యాణి ఉపేందర్ మల్లేశం సెక్రెటరీ వెంకట్ ప్రైమరీ స్కూల్ హెచ్ఎం మయూరి అంగన్వాడీ టీచర్లు దేవిక జ్యోతి ఆశా కార్యకర్తలు మరియు గ్రామస్తులు మధు భాస్కర్ స్కూల్ పిల్లలు వీళ్ళందరితో గ్రామంలోని ప్రధాన రహదారు లో ర్యాలీ నిర్వహిస్తూ ప్రైవేటు పాఠశాలలకు వెళ్లి విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ బడిలో చేర్పించాలని కోరారు.



# రాజాపేట కు గ్రామస్తుడు యశ్వీర్ గౌడ్ అండర్ 19 క్రికెట్ టీమ్ ఎంపిక

రాజపేట, జూన్ 11( ప్రజా జ్యోతి )రాజాపేటకు చెందిన ఊట్కూరు యశ్వీర్ గౌడ్ అండర్ 19 వన్డే టీంకు ఎంపికయ్యాడు. బంతి తో తిప్పుతూ, బ్యాటుతో బాదుతూ ఉత్తమ ప్రతిభ కనబరిచి యశ్వీర్ గౌడ్ శ్రీలంక టూరుకు ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు అభినందించారు. రాజాపేట సంస్థానానికి, యాదాద్రి జిల్లా కు, రాష్ట్రానికి, దేశానికి ఆడుతూ విజయాలు సొంతం చేసుకొని దేశం గర్వపడేలా ఎదగాలని పలువురు కోరారు.



# మిషన్ భగీరథ పైపులైన్ పగిలి వృథాగా పోతున్న త్రాగునీరు...!

## ప్రక్కనే లెవెన్ కెవి కరెంట్ స్తంభం రైతులకు, పశువులకు పొంచి ఉన్న ప్రమాదం......!!

## పట్టించుకోని అధికారులు.....!!

## ఏఈ పర్యవేక్షణ లేకపోవడంతో వర్కర్ల నిర్లక్ష్యం.....!!

**మోతె జూన్ 11 (ప్రజా జ్యోతి):**

మోతె మండల పరిధిలోని ఉర్లుగొండ -- సర్వారం రహదారి పక్కన మిషన్ భగీరథ పైపులైన్ పగిలి నాలుగు రోజులుగా వేలాది లీటర్ల త్రాగునీరు వృథాగా పోతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పగిలిన పైపులైన్‌కు సమీపంలోనే 11 కేవీ విద్యుత్ స్తంభం ఉండటంతో రైతులు, పశువులకు ప్రమాదం పొంచి ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు కొన్ని గ్రామాల్లో మిషన్ భగీరథ త్రాగునీరు సక్రమంగా అందక ప్రజలు ఇబ్బందులు పడుతుండగా, మరోవైపు పైపులైన్ లీకేజీ కారణంగా విలువైన త్రాగునీరు వృథాగా పోవడం విచారకరమని పేర్కొంటున్నారు.మిషన్ భగీరథ ఏఈ పర్యవేక్షణ లోపం



కారణంగా లైన్‌మెన్లు, వర్కర్లు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పైపులైన్ల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించి లోపాలను వెంటనే సరిచేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి పగిలిన పైపులైన్‌ను వెంటనే మరమ్మతు చేసి త్రాగునీటి వృథాను అరికట్టడంతో పాటు నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# బాబోయ్... ఎస్ టి ఓ ఆఫీస్....!

## శిధిలావస్థలో పాత భవనం...

## నిర్మాణం పూర్తయిన ప్రారంభానికి నోచుకోని కొత్త భవనం

## బిక్కుబిక్కుమంటున్న సిబ్బంది...

## ఆందోళనలో పెన్షనర్లు

**మిర్యాలగూడ, జూన్ 11, ( ప్రజాజ్యోతి ):**



మిర్యాలగూడ సబ్ ట్రెజరీ ట్రెజరీ కార్యాలయం పరిస్థితి ఘోరంగా మారింది.. పెచ్చులు ఊడిపోయి.. మొక్కలు మొలిచి శిథిలావస్థలో ఉన్న పాత భవనం లో బిక్కు బిక్కు మంటూ ఉద్యోగులు పెన్షనర్లు కాలం గడపాల్సిన పరిస్థితి నెలకొంది.... పక్కనే లక్షలు ఇచ్చి ప్రభుత్వ నిధులతో నిర్మాణం పూర్తి చేసుకున్న భవనం ఉన్నప్పటికీ... ప్రారంభానికి నోచుకోక పోవడంతో... నిరుపయోగంగా మారింది... అది ఎప్పుడు వినియోగంలోకి వస్తుంది..తమ కష్టాలు ఎప్పుడు తీరుతాయని వారు ఆశగా ఎదురుచూస్తూ ఉన్న పరిస్థితి నెలకొంది. మిర్యాలగూడ ఉప కోశాధికారి కార్యాలయ (ఎస్టిఓ)నూతన భవనం నిరూపయోగంగా ఉండగా,శిథిలావస్థ భవనంలోనే కార్యాలయ పనులుకొనసాగుతున్నాయి. సుమారు 50 లక్షల రూపాయల వ్యయంతో మిర్యాలగూడలో ఎస్టిఓ భవన నిర్మాణానికి తహసీల్దార్ కార్యాలయంలోనే స్థలం కేటాయించగా సంవత్సరం క్రితం భవన నిర్మాణం చేపట్టారు. భవన నిర్మాణం పూర్తయి సుమారు 3 నెలలు కావస్తున్న ప్రారంభానికి నోచుకోలేదు. ప్రస్తుత భవనం ఉత్తర భాగం గోడకు పగుళ్ళు,గోడలో, ఉత్తర భాగంలో గోడలో రావి మొక్కలు మొలిచాయి అదేవిధంగా రోడ్డు వెడల్పు పనుల్లో భాగంగా తొలగించాల్సిన పరిస్థితి ఉంది. అయితే మరెందుకో నూతన భవనంలోకి ప్రవేశ్నించ లేకపోతున్నారు. శిథిలమవుతున్న భవనం ఎప్పుడు కూలుతుందో అనేవిధంగా ఉంది. దీంతో సిబ్బంది బిక్కుబిక్కుమంటూ తప్పనిసరి పరిస్థితుల్లో తమ పనులు కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా ఆర్థిక శాఖ అధికారులు నూతన భావనంలోకి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని పెన్షనర్లు కోరుతున్నారు.




# ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు విడుదల

## -ఇంటర్ ఫలితాల్లో ప్రధమ 87శాతం, ద్వితీయ 97శాతం ఫలితాలు

నిడమానూరు, జూన్ 11(ప్రజాజ్యోతి):నిడమనూరు మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించారు. గురువారం విడుదల చేసిన విడుదలైన అడ్వాన్స్ సప్లమెంటరీ ఫలితాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం 62 మంది ఇంప్రూమెంట్ తో సహా పరీక్ష హాజరు కాగా 54 మంది ఉత్తీర్ణులై ఇంటర్ ప్రధమ పాస్ పర్సంటేజ్ 87శాతం ఉంది. అదే విధంగా ద్వితీయ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు 30 మంది పరీక్షకు హాజరు కాగా 29 మంది ఉత్తీర్ణులై 97% పాస్ పర్సంటేజ్ గా ఉన్నది. ఈ విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులను ప్రిన్సిపల్ బి నిర్మల్ , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలు కొనసాగుతున్నాయి. కావున ఆసక్తి గల విద్యార్థిని విద్యార్థులు కళాశాలలో సంప్రదించగలరు.



# రోడ్డుపై. విరిగిపడి చెట్టు కొమ్మలు తొలగించిన ఎస్ఐ చిరంజీవి.

**నాగారం జూన్ 11 ప్రజా జ్యోతి.**

నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా మీసేవ కేంద్రం వద్ద తుంగతుర్తి వెళ్లే రహదారిపై అకాల వర్షం తో పాటు బలమైన గాలులు వీయడంతో చెట్టు కొమ్మలు విరిగి పడడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడి వాహనదారులు ఇబ్బంది పడుతుండగా సమస్యను గుర్తించిన ఎస్సై చిరంజీవి వెంటనే అప్రమత్తమై సిబ్బంది స్థానికుల సహాయంతో చెట్టు కొమ్మల్ని తొలగించి రాకపోకలకు



అంతరాయం లేకుండా చేశారు. ఎస్ఐ సమయ స్ఫూర్తిని చూసి స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన వెంట హోమ్ గార్డ్ లు నాగయ్య హరికృష్ణ తదితరులు ఉన్నారు.

# నాణ్యమైన విద్యను అందించడం పైనే ఉపాధ్యాయులు దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్గొండ జూన్ 11(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

నల్గొండ జిల్లా కేంద్రంలోని కోమటిరెడ్డి ప్రతీక్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ద్వారా నాణ్యమైన విద్యను అందించడం పైనే ఉపాధ్యాయులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. గురువారం ఆయన బొట్టుగూడ కోమటిరెడ్డి ప్రతీక్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి తరగతి గదులు, పరిసరాలు, డైనింగ్, లైబ్రరీ, క్రీడా పరికరాలు, తదితరాలను తనిఖీ చేశారు. పాఠశాల ద్వారా గుణాత్మక విద్యతో పాటు, పరిసరాలు







కూడా ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేలా చూడాలని, టాయిలెట్స్ ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, తరగతి గదులు, పాఠశాల ఆవరణ శుభ్రంగా ఉండాలని, పాఠశాలలు ప్రారంభం అవుతున్న దృష్ట్యా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించేందుకు పాఠశాల పక్కనే ఉన్న స్థలంలో తాత్కాలికంగా కిచెన్ ఏర్పాటు చేయాలని చెప్పారు. అలాగే తరగతి గదిలో ఏసీలు వినియోగించేటప్పుడు తరగతి గదులు మూసి ఉంచాలని, పాఠశాలలోని లైబ్రరీ, గేమ్స్, ఇతర అన్ని పరికరాలు విద్యార్థులు వినియోగించుకునే విధంగా చూడడమే కాకుండా వాటిని జాగ్రత్తగా సంరక్షించాలన్నారు. పాఠశాలలో పచ్చదనం ఉండే విధంగా మొక్కలకు నిరంతరం నీరందించాలని, మొక్కలు ఎండిపోకుండా చూడాలని, పాఠశాల ఆవరణలోకి వాహనాలు రాకుండా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్ వెంట నల్గొండ ఎంజిఓ అరుంధతి, పాఠశాల హెడ్మాస్టర్, ు ఉన్నారు.



# ఏఎమ్ఆర్పి హై లెవెల్ కెనాల్ లైనింగ్ పనుల పట్ల హర్షం

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండ జూన్ 11(ప్రజాజ్యోతి ప్రతినిధి): సుమారు 442 కోట్ల రూపాయలతో చేపట్టిన ఏఎమ్మార్పీ హై లెవెల్ కెనాల్ లైనింగ్ పనులను జూలైలోపు సాధ్యమైనంత వరకు పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి ఇరిగేషన్





ఇంజనీరింగ్ అధికారులు ఆదేశించారు. గురువారం ఆయన నల్గొండ మండల, నర్సింగ్ బట్ల, కుదవన్ పూర్, గుండ్లపల్లి వద్ద ఏ ఎంఆర్పి హై లెవెల్ కెనాల్ లైనింగ్ పనులను పరిశీలించారు. పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి పనులను ఇంకా వేగవంతం చేయాలని, జూలై 31లోగా ఎంత ఎక్కువ వీలైతే అంత ఎక్కువ పనులు పూర్తి చేసి ఎక్కువ నీరు సులభంగా కిందికి వెళ్లేలా చూడాలని అన్నారు. లైనింగ్ కోసం తాను ప్రత్యేకించి రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి 442 కోట్ల రూపాయలను మంజూరు చేయించడం జరిగిందని, దీనిని దృష్టిలో ఉంచుకొని రైతులకు మేలు కలిగే విధంగా ఈ వానకాలం పంటకు ఎక్కువ నీరు కిందికి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కాగా ఏఎంఆర్పి కాల్వల లైనింగ్ అంగడిపేట నుండి మొదలుకొని మూసీ వరకు సుమారు 136 కిలోమీటర్ల వరకు చేపట్టడం జరుగుతున్నది. 1985- 86 లో జరిగిన ఎంఆర్పి కాలువ తవ్వకం పూర్తికాగా, 40 సంవత్సరాల తర్వాత రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవతో లైనింగ్ పనులకు నిధులు మంజూరు అయ్యాయి. కాలువ లైనింగ్ పనులు పూర్తయితే రెండు లక్షల ఇరవై వేల ఎకరాలకు సాగునీటిని సులభంగా అందించవచ్చు. ప్రస్తుతం లైనింగ్ లేనందువల్ల ఆయకట్టు చివరి భూములకు నీరంధక రైతులు ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిందే. లైనింగ్ పూర్తి అయితే కాలువలో సులభంగా నీరు ప్రవహించి త్వరగా చివరి వరకు చేరుతుంది అంతేకాక ఎక్కువ ఆయకట్టుకు నీరు అందించే అవకాశం ఉంది. మంత్రి వెంట ఇరిగేషన్ సి ఈ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ ఈ భద్రు, ఈ ఈ నెహ్రూ నాయక్, ఇతర ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణ పనులు వేగవంతం చేయాలి .. జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

**నల్గొండ జూన్ 11(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

ఇరిగేషన్ ప్రాజెక్టుల భూ సేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో లోని ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉదయ సముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, ఏకేబీఆర్ లిఫ్ట్ ఇరిగేషన్, ఒట్టిముక్కల – కృష్ణాపురం, చింతపల్లి – దున్నపోతుల గండి లిఫ్ట్ ఇరిగేషన్, పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, ధర్మారెడ్డిపల్లి, పిలాయిపల్లి కాలువలు, డిండి మెయిన్ కెనాల్, నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్, శివన్నగూడెం, అంబాభవాని తదితర ప్రాజెక్టుల పనుల పురోగతిని ప్రాజెక్టు వారీగా సమీక్షించారు. భూసేకరణకు సంబంధించి ఇంకా ఎంత భూమి పెండింగ్‌లో ఉందో, ఎంత భూమి స్వాధీనం చేసుకున్నారో, అవార్డులు ఎంత మేరకు పాస్ అయ్యాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ పూర్తయిన ప్రాంతాల్లో అవార్డులు త్వరితగతిన పాస్ చేసి ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీర్లు, కాంట్రాక్టర్లకు సూచించారు. భూసేకరణ, పరిహారం చెల్లింపులు, నిర్మాణ పనుల మధ్య సమన్వయం పెంచి నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఆర్ ఎన్ఆర్ (పునరావాసం మరియు పునరుద్ధరణ) పరిధిలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు కల్పించాల్సిన సౌకర్యాలు, ప్రయోజనాలను వేగంగా అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



ప్రాజెక్టుల అమలులో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించి, సాగునీటి లక్ష్యాల సాధనకు అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా రెవిన్యూ అధికారి దశరథ నాయక్, ఆర్డీవోలు, తహసిల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి నల్గొండ జిల్లా పర్యటన కు ఏర్పాట్ల పరిశీలన

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్

**నల్గొండ జూన్ 11(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

ఈనెల 17న రాష్ట్ర ముఖ్యమంత్రి నల్గొండ జిల్లా పర్యటనకు రానున్నందున పర్యటన ఏర్పాట్ల విషయమై గురువారం జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ లు సంబంధిత శాఖల అధికారులతో కలిసి నల్గొండ జిల్లా, కనగల్ సమీపంలో ఏర్పాట్లను పరిశీలించారు. కనగల్ వద్ద సుమారు







14,500 కోట్ల రూపాయలతో హ్యాం రోడ్లకు రాష్ట్ర ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్న దృష్ట్యా, అలాగే ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రాక ఏర్పాట్లపై, బహిరంగ సభ నిర్వహణ ఏర్పాట్లు, హ్యాం రోడ్ల పైలాన్ ఏర్పాటుకై స్థలాన్ని పరిశీలించారు. ముందుగా కనగల్ మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల సమీపంలో వెనకవైపు ఉన్న స్థలాన్ని బహిరంగ సభ కోసం పరిశీలించారు. అంతేకాక గోదాం పక్కన దేవరకొండ రోడ్డు వద్ద హ్యాం రోడ్ పైలాన్ ఏర్పాటు కై పరిశీలించారు. దీంతోపాటు, బహిరంగ సభ స్థలాన్ని,వాహనాల పార్కింగ్ స్థలాన్ని, అలాగే హేలిప్యాడ్ స్థలాలను పరిశీలించారు. దీంతోపాటు, చెట్ల చెన్నారం వద్ద హెలిప్యాడ్ కు, ధర్వేశిపురం వద్ద కూడా హెలిప్యాడ్ ఏర్పాటుకు స్థలాలను పరిశీలించారు. ధర్వేశిపురం రేణుక ఎల్లమ్మ తల్లి దర్శనం, బహిరంగ సభ,హ్యాం రోడ్ల పైలాన్ హేలిపాడు స్థలాలపై రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి దృష్టి తీసుకు వెళ్లిన తర్వాత బహిరంగ సభ నిర్వహించే ప్రదేశాన్ని ఖరారు చేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా బహిరంగ సభకు వివిధ ప్రాంతాల నుండి వచ్చే ప్రజలకు ఇబ్బందులు ముఖ్యంగా ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీతో కోరారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కనగల్ తో పాటు, ధర్వేశిపురం రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ దర్శనం ఉన్నందున అక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ట్రాఫిక్ జామ్ కాకుండా వాహనాల మళ్లింపు వంటి వాటిపై కూడా చర్చించారు. బహిరంగ సభ వేదిక, టెంట్లు, కుర్చీలు, అలాగే భారీకేడ్లు, సభాస్థలి, పైలాన్ నిర్మాణం తదిత అంశాలపై కలెక్టర్, ఎస్పీలు పరిశీలించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఎస్ ఈ శ్రీధర్ రెడ్డి, డి ఈ గణేష్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ఫలాలు ఎస్సీలకు అందాలి



**పెన్ పహాడ్, జూన్ 11( ప్రజా జ్యోతి ):**

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సాధించిన ఎస్సీ వర్గీకరణ ఫలితాలు ప్రతి జాతి బిడ్డకు అందడమే లక్ష్యంగా 'గో టు విలేజ్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు.గురువారం పెన్ పహాడ్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్, ఎమ్ఎస్పీ అనుబంధ సంఘాల నియోజకవర్గ సన్నాహక సమావేశం జరిగింది.ఈ సందర్భంగా మండల కో-ఇంచార్జ్ మొండికత్తి మనోజ్ మాదిగ, మండల అధ్యక్షుడు కొండేటి గోపి మాదిగ మాట్లాడుతూ.. వర్గీకరణ ఫలాలపై గ్రామాల్లోని విద్యార్థులు, నిరుద్యోగులను చైతన్య పరచాలని అన్నారు.మే 25 నుండి జూలై 5 వరకు జరిగే నలభై రోజుల 'గో టు విలేజ్' ప్రచారంలో జాతిని సంఘటితం చేయాలని పిలుపునిచ్చారు.ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ దిమ్మెలను ఏర్పాటు చేసి, జూలై ఏడవ తారీఖున జరిగే ఎమ్మార్పీఎస్ ముప్పై రెండవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పండగలా నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వలపట్ల చందు, మామిడి సందీప్, బచ్చలకూరి గోపి, పల్లెపంగి పందు, నెమ్మది రాకేష్, వేణు, మహేష్, వెంకటేష్, మణి, మదన పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధితో రాణించాలి

**నూతనకల్.. జూన్ 11 (ప్రజా జ్యోతి):**

యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధితో రాణించాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ఎస్సై ఆర్ నాగరాజు లు కోరారు. గురువారం మండల కేంద్రంలో పిఎంఈజిపి నిధులనుండి ఏర్పాటుచేసిన శ్రీ వెంకటేశ్వర బయో ప్రోడక్ట్ కంపెనీని స్థానిక సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ తో కలిసి



ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి ప్రోప్రైటర్ బూడిద సంధ్య అనంతుల మల్లేశ్వరి భూరెడ్డి సంజీవరెడ్డి కట్ట మల్లారెడ్డి భీమిడి యుద్ధంరెడ్డి అనంతుల వెంకన్న బూడిద శ్రీనివాస్ చురుకంటి చంద్రారెడ్డి మద్దెల సురేందర్ యాస శంకర్ రెడ్డి కొలగాని వెంకన్న తదితరులున్నారు.

# బంగారు పతక వీరులకు అభినందనల వెల్లువ

ఇటీవల భూటాన్ దేశం లో నిర్వహించిన అత్యాపత్య పోటీల్లో సుమారు 10 దేశాల క్రీడాకారులతో తలపడి బంగారు పథకాలు సాధించి విజయం సాధించిన సంగారెడ్డి మండలం హనుమాన్ నగర్ గ్రామపంచాయతీ దాసుగడ్డ తండా కి చెందిన బిందు,నెనావత్ ప్రకాష్ లను కలెక్టర్ ప్రతీక్ జైన్ అభినందించారు. గురువారం కలెక్టరేట్ లో కలెక్టర్ ప్రతిక్ జైన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన విజేతలను ప్రత్యేకంగా అభినందించారు. మారుమూల గిరిజన ప్రాంతానికి చెందిన బిందు ప్రకాష్ నిరంతర శ్రమతో కఠోర సాధన తో అంతర్జాతీయ స్థాయికి ఎదిగారని వారు సాధించిన విజయం పట్ల ప్రతి ఒక్కరూ అభినందించి ప్రోత్సహించాలని యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు కూన వేణుగోపాలకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లుక్యానాయక్,ఉప సర్పంచ్ రామ్ చందర్,జైల్ సింగ్,గోర్ సేన రాష్ట్ర అధ్యక్షులు జగన్ విజేతల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ని గుర్తించి యజమానికి అప్పగింత :

– ధన్వాడ ఎస్ఐ వెంకటేష్ గౌడ్ విజ్ఞప్తి ;

నారాయణపేట జిల్లా, ధన్వాడ: ధన్వాడ గ్రామానికి చెందిన సంద బాలస్వామి (తండ్రి: బాలయ్య) ఇటీవల తన మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లు ధన్వాడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన వెంటనే ఎస్ఐ వెంకటేష్ గౌడ్ పర్యవేక్షణలో కేంద్ర పరికర గుర్తింపు నమోదుపై సాంకేతికంగా ఫోన్ గుర్తింపు ప్రక్రియ ప్రారంభించారు.పోలీస్ స్టేషన్ స్థాయి ఆపరేటర్ శ్రీ బి. రామాంజనేయులు ప్రత్యేక శ్రద్ధగా పనిచేసి, సాంకేతిక నైపుణ్యంతో చేపట్టిన ట్రేసింగ్ ద్వారా పోగొట్టిన మొబైల్ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అవసరమైన ధృవీకరణ కార్యక్రమాలు పూర్తయ్యాక, తేది 11.06.2026న ఆ మొబైల్ను సంద బాలస్వామికి తిరిగి అప్పగించారు.సంద బాలస్వామి, తమకు ఎంతో విలువైన మొబైల్ తిరిగి లభించడంతో ఆనందం వ్యక్తం చేసి, వేగంగా స్పందించి ఫోన్ను గుర్తించి ఇచ్చిన ధన్వాడ పోలీసులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఎస్ఐ తెలిపారు: "ప్రజలు తమ మొబైల్ పోగొట్టుకున్న వెంటనే ఆలస్యం చేయకుండా సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలి మరియు కేంద్ర పరికర గుర్తింపు పోర్టల్ ద్వారా నమోదు చేయించాలని సూచిస్తున్నాం. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి పోలీస్ శాఖ ప్రజల ఆస్తుల రక్షణకు నిరంతరం కృషి చేస్తోంది." పోలీసు సూచనలు **మొబైల్ పోగొట్టుకున్న వెంటనే సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయండి.**

కేంద్ర పరికర గుర్తింపు పోర్టల్ ద్వారా మొబైల్ను బ్లాక్ చేసి నమోదు చేయించండి.మొబైల్ ఐ ఎం ఈ నంబర్ను ముందుగానే భద్రంగా రాసి ఉంచండి.ఫిర్యాదు సమయంలో మొబైల్ బిల్లు, ఐఎమ్ఈఐ వివరాలు అందుబాటులో ఉంచండి. సమయానికి ఫిర్యాదు చేస్తే పోగొట్టిన మొబైల్ తిరిగి పొందే అవకాశాలు పెరుగుతాయి.